విరుకోపం రేణుక ముఖంలో చిందు లాడింది.

"అవును. ఆయన కున్నది ఒక్క కూతురేగా? అన్నట్టు ఆపిల్ల పేరేమిటి?"

"కార్డు చూస్తే తెలుస్తుంది."

రేణుక నాలు గడుగులు వేసి, "నాన్నగారు మరీ మరీ చెప్పమన్నారు..." అన్నది.

"మరి వాళ్ళమ్మాయి?. . ."

"అబ్బ... మీ కెన్నిసార్లు చెప్పాలి, మేడమ్? బలిమాలించుకుంటేనేగాని రారన్నమాట. . ."

"ఓ...నువ్వే కదూ జగన్నాథరావుగా రమ్మాయివి. నీకే నన్న మాట పెళ్ళి!"

రేణుక చెక్కిళ్ళు అరుణిమను దాల్చుకున్నవి.

"అబ్బ ... పొండి, మేడమ్ . . ." అంటూ చేతుల్తో ముఖాన్ని కప్పేసుకుంది.



శ్యామల ఆమె దగ్గిరికి వెళ్ళి చేతులు తీసేస్తూ, "ఉన్న సిగ్గంతా నా దగ్గిరే వృథా చెయ్యకు, రేణూ... ఆ వచ్చే శ్రీవారి కోసం కాస్త అట్టే పెట్టు. . ." అన్నది.

రేణుక నవ్వులు చిందిస్తూ "వస్తా" నంటూ ఉత్సాహంతో అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది.

అది సూర్యాస్తమయ సమయం. పడమటివైపు ఆకాశంలో రానురాను ఎర్రని రంగు తగ్గుతున్నది. రేణుకను గురించి ఆలోచిస్తూ వరండాలో వాలుకుర్చీలో కూర్చుంది శ్యామల. రేణుక చిన్నతనంనుండీ తనకు తెలుసు. ఓ చెడ్డీ వేసుకుని రోడ్డుమీద గెంతులు వేసే చిన్నారి రేణుక...పరికిణీ, జాకెట్టులతో రెండు జడలు వేసుకుని, కళ్యాణ తిలకం పెట్టుకుని, మోపెడు పుస్తకాల్ని రొమ్ముకు హత్తుకుని స్కూలుకి వచ్చే రేణుక . . . యౌవనంలో అడుగిడి, ఓణీ, పరికిణీలతో మందమందంగా అడుగులు వేస్తూ స్కూలుకి వచ్చే రేణుక...వయసు పెరిగింది; వయసుతో పాటు అవయవాలలో మార్పు వచ్చింది. అయితేనేం? ఆమెలో అమాయికత్వం, పసితనం, చిలిపితనం అదృశ్యం కాలేదు! ఇప్పటి కుమారి రేణుక కొద్ది రోజుల్లో శ్రీమతి రేణుక అవుతుంది. దేవుడు చల్లగా చూస్తే ఏడాది తిరిగేసరికల్లా మాతృమూర్తి అవుతుంది!

రేణుక ఎస్. ఎస్. ఎల్. సి. పాసయి నాలుగునెలలు కాలేదు. ఆమెకు పదహారేళ్ళు నిండి ఆర్నెల్లు కాలేదు! ఎస్.ఎస్.ఎల్.సి. రిజల్ట్సు వచ్చిన రోజున పాసయ్యానని ఇంత ముఖం చేసుకుని చెప్పి, కాలేజీలో చేరాలన్న ఉత్సాహాన్ని చూపించిన రేణుక... పది రోజులు గడిచాక దిగాలు ముఖంతో వచ్చి, "నాన్న పెళ్ళి చేసేస్తానంటున్నారు, మేడమ్! నా కేమో ఇంకా చదువుకోవాలని ఉంది. మీ రేమంటారు, మేడమ్?" అన్నది.

"నే నేమంటాను, రేణూ? . . . మన బాగోగులు చూసేది పెద్దవాళ్ళు... వాళ్ళు అన్నీ ఆలోచించే ఓ నిర్ణయానికి వస్తారు."

"అంటే?. . ."

"పెళ్ళన్నది పురుషుడికి వేడుకట, స్త్రీకి అవసరమట! తోడు లేండే పురుషుడు ఉండగలడట కాని, స్త్రీ ఉండలేదట. . . అందుకు కారణాలు స్త్రీ మానసిక, శారీరక బలహీనతలే కావచ్చు. ఎన్ని చదువులు చదివినా, ఉద్యోగాలు చేసినా స్త్రీకి పెళ్ళి తప్పదేమో... పోనీ, నువ్వన్నట్టు పి. యు. సి. లో చేరతావు. ఆ తరవాత బి. ఎ. లో చేరతావు. ఆ తరవాత ఎమ్. ఎ. ఆ తరవాత సరదాకి ఉద్యోగంలో చేరతావు... ఆ తరవాత ఏం చేస్తావు, రేణూ?. . ."

రేణుక మాట్లాడలేదు.

"నువ్వు పోగొట్టుకున్నదేదో తెలుసుకునేసరికి వయసు ముదురుతుంది. అప్పుడు చేసుకుందామనుకుంటే ఎలాంటి వరుడు దొరుకుతాడు?. . ."

". . . . . . . ."

"అంచేత మీ నాన్నగారి ఆలోచనే బావుందనిపిస్తుంది."

"మీ రేమీ అనుకోనంటే ఓ ప్రశ్న అడగాలని ఉంది, మేడమ్!"

శ్యామల చిరునవ్వు నవ్వుతూ, "అడుగు, రేణూ. . ." అన్నది.

"అయితే, మీరిలా ఉండిపోయారేం, మేడమ్?. . ."

ఊహించని ప్రశ్న రేణుక నోటంట రావడంతో శ్యామల తెల్లబోయింది. ఆ ప్రశ్నకు తనేలా సమాధానం చెప్పగలదు? తన బాగోగులు చూడ్డానికి తల్లితండ్రు లున్నారు. తన పెళ్ళి వాళ్ళ బాధ్యత. కొద్ది క్షణాలు శ్యామల మాట్లాడలేదు. చివరకు మాటలు కూడదీసుకుని,

"నేను ముందరే చెప్పాను, రేణూ. . . మన బాగోగులు చూడాలిసింది పెద్దవాళ్ళని. ఆడపిల్లకు పెళ్ళివిషయంలో స్వాతంత్ర్యం లేదు. అది తల్లితండ్రుల బాధ్యత. పెళ్ళివిషయంలో ఆడపిల్ల స్వతంత్రించడం మంచిది కాదేమో?..."

కాలేజీలో చేరతాననీ, తన కప్పుడే పెళ్ళి వద్దనీ తల్లితండ్రుల దగ్గిర మారాం చేసిన రేణుక, తనను కలుసుకున్నాక తల్లితండ్రుల దగ్గిర పెళ్ళి వద్దని మారాం చెయ్యలేదు. మౌనంగా ఊరుకున్నది. దీని ఫలితమే రేణుక పెళ్ళి!

"అదేమిటే, శ్యామలా, చీకట్లో కూర్చున్నావు—లైటు వేసుకోకుండా?"

తల్లి మాటలు విని ఉలిక్కిపడింది శ్యామల. సరస్వతమ్మగారు లైటు వేసింది. వరండా వెలుగుతో నిండిపోయింది. ఆవిడ లోపలకు వెడుతూ,

"ఇందాక ఎవరే వస్తే?. . ."

అన్నది.

"రేణుకమ్మా. . ."

"ఏమిటట విశేషం?. . ."

"పెళ్ళి శుభలేఖ ఇవ్వడానికి వచ్చింది. వచ్చే పదహారో తారీఖున రేణుక పెళ్ళి!"

"ఏ ఊళ్ళో?. . ."

"రాజమండ్రీలో... వాళ్ళ తాతగారింట్లో చేస్తారట. . ."

సరస్వతమ్మగారు కొద్ది క్షణాలు నిలబడిపోయింది. పదహారేళ్ళ రేణుకకు అప్పుడే పెళ్ళంటే ఆవిడకు ఒక పక్క ఆశ్చర్యమూ కలిగింది; ఇంకొక పక్క పెళ్ళి కెదిగిన కూతురికి కళ్యాణఘడియ ఎప్పుడొస్తుందోనన్న బెంగా కలిగింది. కూతురివైపు నిశితంగా చూసిం దావిడ. 'తన కూతురి కేం తక్కువ? రూపమా? చదువా? సౌశీల్యమా?—అవేమీ తక్కువ కాదు! తక్కువయిం దేమిటో తనకు తెలుసు! ఆస్తిపాస్తులు. . . కాకపోతే కొన్ని వేల కట్నం. భర్త, కూతురూ తన మాట పడనిచ్చారు కాదు. . . తన మాట నెగ్గి ఉంటే, శ్యామల ఈపాటికి హాయిగా కాపరం చేసుకుంటూ ఉండేది. దేవుడి దయ ఉంటే దాని కడుపున నాలుగు కాయలు కాసేవి!' ఆవిడ కూతురి వైపు చూసి దిగాలు పడిపోయింది. 'అర్హతలున్న అభ్యర్థికి ఉద్యోగం రావాలంటే ఇన్ఫ్లుయెన్సూ, రూపవతీ, సద్గుణవతీ అయిన అమ్మాయికి పెళ్ళి కావాలంటే కట్నమూ తప్పవులాగుంది' అనుకున్న దావిడ లోపలకు వెడుతూ.

ఆ సాయంత్రం రేణుక పెళ్ళిసంగతి తండ్రితో చెప్పింది శ్యామల.

"వెళ్ళమ్మా, శ్యామలా. . . రేణుక మూడేళ్ళు నీ దగ్గిర చదువుకుంది" అన్నా రాయన.

"ఎలాగూ రాజమండ్రీ వెడుతున్నావు కాబట్టి పాపను చూసి రావచ్చు. . ." అన్నది సరస్వతమ్మగారు.

ఆ రాత్రి శ్యామల పక్కమీద మేను వాల్చిందన్న మాటేకాని, చాలాసేపటి వరకూ నిద్రాదేవి దరి జేరింది కాదు. తను రేణుక పెళ్ళికి రాజమండ్రీ వెళ్ళబోతూందన్న సంగతి గుర్తుకి రాగానే పాప గుర్తుకి వచ్చింది. రాజశేఖరం బావా, విమల అక్కయ్యా గుర్తుకి వచ్చారు. మరిచిన గతమే కళ్ళముందు మెదిలింది...

• • •

ఆంధ్ర దేశంలో కొన్ని వేల గుమాస్తాల్లో రామచంద్రయ్యగారొకరు. ఆయనకున్న ఆస్తిపాస్తుల్లా తాత ముత్తాతల దగ్గిర్నుండి వస్తున్న ఓ పెంకుటిల్లు. ఆయన భార్య సరస్వతమ్మ మంచితనానికీ, ఓర్పుకీ, సహనానికీ మారుపేరే రావిడ. గుమాస్తాగిరీ వెలగబెడుతున్న భర్త సంపాదనతో ఒబ్బిడిగా సంసారాన్ని నడుపుకు రావడమే కాక, నాలుగు డబ్బులు వెనకెయ్యడంకూడా ఆవిడకు తెలుసు. కలిగిన సంతానమల్లా ఇద్దరు ఆడపిల్లలు. పెద్దమ్మాయి విమల, చిన్నమ్మాయి శ్యామల. శ్యామల విమల కన్నా సుమారు రెండేళ్ళు చిన్నది. కొంతకాలం కొడుకు లేడని విచారించినా, ఆ తరవాత తమ జాతకాల్లో కొడుకు రాసిపెట్టలేదని సమాధాన పడ్డారు వాళ్ళిద్దరూ. సరస్వతమ్మగారి మాట

ఎలా ఉన్నా, రామచంద్రయ్యగారు మాత్రం కూతుళ్లను కొడుకుల్లాగే పెంచారు. వాళ్ల కోరికలు తల్లి దగ్గర ఎప్పుడైనా తీరకుండా పోతాయేమో గాని తండ్రి దగ్గర మాత్రం కాదు!

విమలకు పదహారేళ్లు వచ్చేసరికల్లా సరస్వతమ్మగారు కూతురి పెళ్లి గురించి కంగారు పడసాగింది. అప్పటికి విమల ఎస్.ఎస్.ఎల్.సి. చదువుతున్నది. పై చదువులు చదవాలని ఉబలాటపడ్డది. కూతురి మనసు నెరిగిన రామచంద్రయ్యగారు కాదన లేదు. అయితే సరస్వతమ్మగారు మాత్రం వీల్లేదన్నది. ఏ వయసులో జరగాలిసింది ఆ వయసులోనే జరిగితేనే ముచ్చటున్నది. భర్తనూ, కూతుర్నీ ఒప్పించగలిగింది. ఫలితం, రామచంద్రయ్యగారు కూతురికి పెళ్లిసంబంధాలు - వెతకడానికి పూనుకున్నారు. ఆయనకు అన్ని విధాలా నచ్చిన వాడు రాజశేఖరం. అతడు ఎమ్.ఎ. పాసయి రెండేళ్లు కావస్తున్నది. ప్రస్తుతం కాలేజీలో లెక్చరర్‌గా ఉంటున్నాడు. అతడి వయసు సుమారు ఇరవై రెండేళ్లు. ఇక రూపంలో విమలకు సరైన జోడీ. పెళ్లిచూపులనాడు అతడిని చూసి సరస్వతమ్మగారు ముచ్చటపడ్డది. విమల పెళ్లికి సంపూర్ణంగా అంగీకరించింది. అతడు తన అంగీకారాన్ని తెలియపరచడంతో సంబంధం నిశ్చయమయ్యింది.

పెళ్లిపీటలమీద రాజశేఖరాన్ని, విమలను చూసినవాళ్లు వారిద్దరూ చిలకాగోరింకల్లా ఉన్నారనుకుని, వారిరువురి దాంపత్యమూ పూవుకు తావి అబ్బిన చందంగా ఉండాలని దీవించారు.

విమల కాపరానికి వెళ్లిపోయింది. విమలా రాజశేఖరం దాంపత్యం ఒడుదుడుకులు లేకుండా సుఖసంతోషాలతో వెళ్లసాగింది. సరస్వతమ్మగారు, రామచంద్రయ్యగారు కూతురి కాపరాన్ని చూసుకుని సంతోషించేవారు.

శ్యామల చదువు కొనసాగించింది. పదహారేళ్లు నిండేసరికల్లా ఎస్.ఎస్.ఎల్.సి. పాసయింది. ఎస్.ఎస్.ఎల్.సి. పాసవగానే సరస్వతమ్మగారు కూతురి పెళ్లిమాట ఎత్తిందికాని, ఆవిడ మాట చెల్లింది కాదు! అందుకు కారణం, శ్యామల చదువుపై ఆసక్తి చూపించడమే కాదు; చెల్లెల్ని పై చదువు చదివించాలని విమల వాదించింది. స్త్రీ విద్యని ప్రోత్సహించే రాజశేఖరం మరదల్ని చదివించడమే మేలన్నాడు. ఇక రామచంద్రయ్యగారు శ్యామల పెళ్లికి అప్పుడే తొందరేం వచ్చిందన్నారు!

పెళ్లయిన అయిదారేళ్ల వరకూ విమల గర్భం ఫలించక పోవడం సరస్వతమ్మగారికి వెలితిగా అనిపించేది. అయితే కూతురి కడుపున ఓ నలుసు బయల్దేర బోతూందని తెలిసినప్పుడు ఆవిడకు కలిగిన సంతోషానికి అంతులేదు. ఓ శుభముహూర్తాన పండంటి కూతుర్ని కన్నది విమల. ఆ పాప బారసాల ఘనంగా చేశారు. పద్మావతి అని నామకరణం చేశారు.

మరొక రెండేళ్లు గడిచాయి. శ్యామల బి.ఎ., బి.ఇడి. అయింది. ఉన్న ఊళ్లో గరల్స్ స్కూల్లో పంతులమ్మగా చేరింది. కొద్ది నెలల తరవాత రామచంద్రయ్యగారు రిటైరయ్యారు.


ఏ దుర్ముహూర్తాన పట్టుకున్నదో గాని విమలకు జ్వరం పట్టుకుంది. రోజులు గడిచేకొద్దీ అది ఎక్కువయిందే కాని తగ్గింది కాదు. భార్యను బతికించుకోడానికి రాజశేఖరం పెట్టిన ఖర్చుకి అంతులేదు. చూడని డాక్టర్ లేడు. ఆయుర్దాయం రాసిపెట్టకపోతే ఎవరు మాత్రం ఏం చెయ్యగలరు? డాక్టర్లు ఏ జబ్బో నిర్ణయించకుండానే, ఎక్కిన మంచం దిగకుండానే కళ్లు మూసింది విమల.

భార్య పోయిన చాలా కాలంవరకూ రాజశేఖరం మామూలు మనిషి కాలేక పోయాడు. మనిషి చిక్కి శల్యమయినాడు. అతడిలో చురుకుదనం మాయమయింది. కూతుర్ని చూసినప్పుడల్లా అతడి కళ్లముందు భార్య రూపమే మెదిలేది. కళ్లు మూస్తే భార్య అన్న మాటలు అతడి చెవుల్లో గింగుర్లాడేవి. 'పాపకు ఏ లోటూ రానివ్వననీ, అన్యాయం చెయ్యననీ మాట ఇవ్వండి' అన్నది. తను విమల చేతిలో చెయ్యి వేశాడు. విమల మరి మాట్లాడలేదు. 'పాప కోసం నేను బతకాలి' అన్న నిర్ణయానికి వచ్చాడు. ఆ పాపలో విమలను చూసుకుంటూ రోజులు వెళ్లబుచ్చసాగాడు.

మనుమరాలి పెంపకం బాధ్యత తాము తీసుకుందామనీ, తమ దగ్గర ఉంచుకోవాలనీ రామచంద్రయ్యగారూ, సరస్వతమ్మగారూ ఎంతగానో ప్రయత్నించారు. కాని, రాజశేఖరం కూతుర్ని అత్తమామల దగ్గర ఉంచడానికి ఒప్పుకోలేదు.

"విమలకు మాటిచ్చాను—పాపకు ఏలోటూ రానివ్వననీ, అన్యాయం చెయ్యననీ. . . అంతేకాక విమల ఎలాగూ లేదు. విమల లేని ఇంట్లో పాపకూడా లేకపోతే నేను బతకలేను. పాపను చూస్తూంటే విమల నా దగ్గర లేదనిపించదు. . . దాని మొహంలో విమలే నాకు కనిపిస్తుంది" అన్నాడు.

శ్యామల పోయిన ఏడాది వరకూ రాజశేఖరం మళ్లీ పెళ్లి చేసుకుందామనుకుంటున్నాడని కాని, గతించిన భార్యను మరిచిపోయాడనికాని రామచంద్రయ్యగారూ, సరస్వతమ్మగారూ అనుకోలేదు. రాజశేఖరం తల్లి శ్రీదేవమ్మగారు రామచంద్రయ్యగారికి ఓ ఉత్తరంరాసింది. చిన్నకొడుకును చూస్తూంటే తన గుండె చెరువై పోతున్నదట. ముప్పయ్యేళ్లు పైబడిన బ్రహ్మచారులు ఆంధ్రదేశంలో కోకొల్లలుగా కనిపిస్తున్న ఈ రోజుల్లో, ముప్పయిరెండేళ్ల తన కొడుకు విధివశాన భార్యను పోగొట్టుకుని విరాగిలా ఉండడం చూడలేక పోతున్నదట. అంతేకాక మనమరాలి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని తనొక నిర్ణయానికి వచ్చిందట. అది కొడుక్కి మళ్లీ పెళ్లి చెయ్యడం. అయితే, ఇంత కాలమూ సవతితల్లి వస్తే మనమరాల్ని సరిగ్గా చూస్తుందో, లేదోనన్న శంకతో



జాప్యం చేసిందట. తన కొడుక్కి భార్య కావాలి. ఆ పిల్ల తన మనవరాల్ని స్వంత కూతురులా చూసుకోవాలి. ఆలోచించగా తనకో పరిష్కారమార్గం తోచిందట. అది—శ్యామలను కోడలుగా చేసుకోవడం! శ్యామల పాపకు స్వయానా పినతల్లి కాబట్టి ప్రేమతో చూసుకోగలదట! శ్రీదేవమ్మగారి ఉత్తరం చదివిన రామచంద్రయ్యగారు ఉగ్రులయ్యారు.

"ఈ శ్రీదేవమ్మకి వయసొచ్చిన కొద్దీ ఉన్న మతి పోతూంది. శ్యామలను ఇవ్వమని ఎలా వ్రాసింది?"

"పోన్లెద్దురూ! ఆవిడ పెద్దవారు. ఏదో వ్రాశారు. ఆలోచిస్తే ఏంపోయింది? రాజశేఖరానికి ముప్పయిరెండేళ్లు. ఆ వయస్సులో ఏకాకిగా ఉండమని ఎవరూ అనరు. ఈ కాలంలో ఆ వయసు పెళ్లి కొడుకులను ఎంతమందిని చూడ్డం లేదు? అతను మళ్లీ పెళ్లి చేసుకుంటా నాలేకాని, పిల్లనిచ్చేవాళ్లు బోల్డంతమంది. చేసుకుందామనుకుంటే మన పిల్లనివ్వమంటే మరొకళ్ల పిల్లని చేసుకుంటాడు. కానీ, మనం పాప సంగతి ఆలోచించాలిగా. . . పరాయి పిల్ల వస్తే దాన్ని సరిగ్గా చూస్తుందంటారా? సవతి తల్లుల చేతుల్లో కష్టాలు పడుతున్న పిల్లల్ని ఎంతమందిని చూడ్డం లేదు?"

"పాపని మనం అట్టే పెట్టుకుంటున్నాంగా?"

సరస్వతమ్మగారు నవ్వింది.

"మీ రన్నది నిజమే. . . మన మరొకరు చూడాల్సిన వయసు మనవి."

"శ్యామల పెళ్లయ్యాక దాని దగ్గర అట్టే పెట్టుకుంటుంది. దానికి పాపంటే తగని ముద్దు. పాపని మన దగ్గర ఉంచడానికే అతను ఒప్పుకోలేదు. అలాంటిది శ్యామల దగ్గర ఉంచడానికి ఒప్పుకుంటాడా? పోనీ, ఒప్పుకుంటాడనుకుందాం. మీ రన్నట్లు శ్యామలకు పాపంటే ముద్దే. అదికూడా పాపను తన దగ్గర ఉంచుకోడానికి ఇష్టపడుతుందనుకుందాం. కానీ, ఆ వచ్చే భర్త ఒప్పుకోవద్దూ?. . ."

"నువ్వేన్నయినా చెప్పు, సరస్వతీ. నాకు ఇష్టం లేదు. . ."

"ఆలోచించమంటున్నాను . . . ఎందుకు ఇష్టం లేదు? రాజశేఖరానికేం తక్కువ? అందం ఉంది. చదువు ఉంది. ఉద్యోగమూ, ఆస్తిపాస్తులూ ఉన్నాయి. వయసు మాత్రం ముప్పయిరెండేగా? మన శ్యామలకు మాత్రం ఇరవై నాలుగేళ్లు లేవూ? కనీసం అయిదారేళ్ల

(తరువాయి 124వ పేజీలో)

# ఇంటికి దీపం

( 63 వ పేజీ తరువాయి )

వార ఉండాలనుకున్నా, దానికి మువ్వై ఏళ్ళ ఎరుడు కావద్దూ?"

'ఎవ్వేన్నయినా చెప్పు, సరస్వతీ! శ్యామలను రాజశేఖరానికి ఇవ్వడం నా కిష్టం లేదు."

"ఎందుచేత?. . ."

"మనకు ఉన్నదల్లా అదొక్కర్తే. పై సంబంధాలు చూసే శక్తిలేక రెండో పెళ్లి వాడి కిచ్చామని అది బాధపడుతుంది. దాని మనసు నొప్పించలేను. . ."

సరస్వతమ్మగారు మరి వాదించ లేదు. "మీ ఇష్టం" అని ఊరుకున్నది.

తల్లితండ్రుల మధ్య సాగిన సంభాషణ శ్యామల చెవిన పడకపోలేదు. ఆ రాత్రంతా ఆమె ఆలోచిస్తూనే ఉన్నది. అస లీ ఆలోచన శ్రీదేవమ్మగారికే వచ్చిందో, బావకే వచ్చిందో అర్థం కాలేదు. బావ తనను ఓ చిన్నపిల్లలా జమకట్టి మాట్లాడేవాడు. కాలేజీలో చేరిన కొత్తల్లో — 'ఓ కాలేజీ అమ్మాయ్' అనేవాడు. కాసిని పుస్తకాలు ఎక్కువగా కాలేజీకి తీసుకువెడితే — 'అంత ఆయాస పడుతూ అన్ని పుస్తకాలు మోసేకంటే ఓ కూలివాణ్ణి పెట్టుకోకూడదూ?' అనేవాడు. అలాంటి బావ తనను పెళ్లి చేసుకుందా మనుకుంటున్నాడా? అక్కయ్య భర్తగా చూసిన అతడిని భర్తగా ఎలా ఊహించుకోగలదు! అస లీ ఆలోచన బావకు రాలేదేమో? శ్రీదేవమ్మగారికే వచ్చిందేమో? ఆవిడ మాత్రం విశాఖపట్నంలో పెద్దకొడుకు దగ్గిరే ఉంటుంది. చిన్నకొడుకుపై అంత ప్రేమ ఉంటే తనే వచ్చి ఉండకూడదూ? ఎవరైనా ఏమైనా అంటే, "వయసు పైబడింది. ఈ వయసులో ఒకరు నాకు చాకిరీ చెయ్యాల్సిందే కాని, చేద్దామని ఉన్నా నాకు శక్తేదీ?. . ." అంటుంది.

ఏమయితేనేం? తల్లితండ్రులు ఆ విషయం శ్యామల దగ్గిర కదపలేదు. రామచంద్రయ్యగారు శ్రీదేవమ్మగారికి సమాధానం వ్రాయనూ లేదు. రాజశేఖరం మళ్లీ పెళ్లిచేసుకోవాలన్న దృఢనిశ్చయంలో ఉన్నాడనికాని, ఎవరినైనా అమ్మాయిల్ని చూశాడనికాని వార్త రాలేదు. ఇదంతా జరిగి ఏడాది కావస్తున్నది. శ్యామల ఆ విషయం ఇంచుమించు మరిచిపోయిందనే చెప్పవచ్చు. రేణుక పెళ్లికి రాజమండ్రీ వెళ్లబోతున్నది కాబట్టి, గతమంతా మనసులో మెదిలింది.

* * *

పెళ్లి రేపు రాత్రనగా పెళ్లివారు నాలుగు బస్సుల్లో రాజమండ్రీ చేరుకున్నారు. పెళ్లికూతురి తాతగారింట్లోనే పెళ్లి కావడంవల్ల ఏర్పాట్లన్నీ అప్పటికే సిద్ధమయినాయి. బంధువులు ఒక్కొక్కరే రాసాగారు. శ్యామల వెళ్లిన రోజు సాయంత్రం పాపను చూడ్డానికి రాజశేఖరం ఇంటికి వెడదామనుకున్నది గని, ప్రయాణపు బడలికవల్ల వెళ్లలేక పోయింది అంతేకాక రేణుక ఆమెను కదలనిచ్చిందికాదు. ఆ రోజంతా "మేడమ్. . . మేడమ్" అంటూ ఆమె కూడా కూడా తిరుగుతూనే ఉంది.

ఆ మరునాడు పాపకు ఓ నైలాను ఫ్రాక్, బిస్కెట్లూ, చాకలెట్లూ తెప్పించింది శ్యామల. సాయంత్రం అయిదు గంటలవేళ రిక్షా చేసుకుని రాజశేఖరం ఇంటికి బయలుదేరింది. రిక్షా దిగి చూడబోతే ఇంటికి తాళం వేసి ఉంది. శ్యామల నిరుత్సాహ పడిపోయింది. 'బావ విశాఖపట్నం వెళ్లాడేమో?' అనుకున్నది. కొద్ది క్షణాలు నిలబడి, 'ఇంత దూరం ఎలాగా వచ్చాను కద, బావ ఊళ్లో ఉన్నదీ, లేనిదీ కనుక్కుని వెడితే మంచి'దనుకుని పక్కవాటా గుమ్మం దగ్గిరకు వెళ్లింది. గుమ్మం దగ్గిర చతికిలబడి ఓ వయసుపైబడిన స్త్రీ మల్లెలమాలను గుచ్చుతున్నది. ఆవిడ వయసు దాదాపు ఏభైయ్యేళ్లుండ వచ్చు. నుదుట విండైన కుంకుమ బొట్టుతో లక్ష్మీదేవిలా కలకల్లాడుతున్న దావిడ. కొద్ది క్షణాలు ఆవిడ వైపు చూస్తూ నిలబడిపోయింది శ్యామల. ఆవిడ శ్యామలను చూసి, "ఎవరు కావాలమ్మా?" అన్నది.

"రాజశేఖరంగారి కోసం వచ్చానండీ. వాళ్ళు ఊళ్లో ఉన్నారేమో తెలుసుకుందామని వచ్చాను."

"ఉన్నాడమ్మా. షికారుకి వెళ్లి ఉంటాడు."

వచ్చేపోయే వాళ్లను చూస్తూ గుమ్మం దగ్గిర నిలబడింది శ్యామల.

"ఎంతసే పలా నుంచుంటావు, తల్లీ!. . . లోపలకు వచ్చి కూర్చో. . ."

శ్యామల వెనుదిరిగి చూసింది. ఆవిడ అప్పటికే లేచి కుర్చీ ముందుకు లాగింది. శ్యామల లోపలకు వచ్చి కూర్చుంది. మల్లెలమాలను మూడు ముక్కలు చేసి శ్యామలకు ఓ ముక్క ఇచ్చి తవొకటి పెట్టుకుని, మూడోది బల్లమీద పెట్టి నేలమీద చతికిలబడిం దావిడ.

"రాజశేఖరం ఏ కేమైనా బంధువా, తల్లీ?. . ."

"మా బావగారేనండి. . ."

"అంటే, విమల. . ."

"మా అక్కయ్యేనండి!"

శ్యామల బాగా మెల్లిగా అన్నది. ఆవిడ దీర్ఘమైన నిట్టూర్పు విడిచింది. కొద్ది క్షణాలు వారిరువురి మధ్యా సంభాషణ సాగలేదు. ఆవిడ అన్నది:

"ఏమిటో, తల్లీ. . . కొందరి జీవితాల్ని చూస్తుంటే 'అసలు దేవుడున్నాడా?' అనిపిస్తుంది. రాజశేఖరం వయసెంత చెప్పు? అతని కా వయసులో ఈ కష్టాలేమిటి? కాలేజీలో పనిచేస్తున్నాడన్నమాటేగాని, తనపనేమిటో తనేమిటో అంతే. ఎప్పుడైనా కాలేజీ పిల్లలు వస్తారా, వాళ్లకు కావలిసింది చెప్పి పంపుతాడు. ఈ రోజుల్లో కొంతమంది మేస్టర్లు క్లాసుల్లో పాఠాలు సరిగా చెప్పక ప్రయివేట్లు చెప్పి డబ్బు సంపాదించటం లేదూ? అత నెప్పుడైనా, ఎవరి దగ్గిరైనా ఓ కానీ తీసుకుని ఎరుగునా? ఆడపిల్లలు వస్తూంటారా, ఎప్పుడైనా చొరవ తీసుకుని వెకిలివేషాలు వేశాడా? కాలేజీ పిల్లలు అత న్నేమంటారో తెలుసా?. . ."

"ఏమంటారు?. . ."


"దేవుడు మేస్టారంటారు. అతను నిజంగా దేవుడే, తల్లీ. . ."

". . . . . ."

"ఇప్పటికీ విమల నా కళ్లముందు మెదులుతూంది. వాళ్లిద్దరూ ఎంత అన్యోన్యంగా ఉండేవారు! ముచ్చట వేసేది. అతను కాలేజికి వెళ్లినదగ్గిర్నుండీ 'ఎప్పుడొస్తాడా?' అని ఎదురుచూసేది విమల. అతను మాత్రం? ఓ సినిమాకి వెడితే భార్య కూడా ఉండాలి. ఓ బజారుకి వెడితే భార్య పక్కన ఉండాలి. వాళ్లిద్దర్నీ చూసి దేవుడు ఓర్వలేకపోయాడేమో? కాకపోతే ఆ మాయదారి జబ్బు ఆ పిల్లకే రావాలా? భార్యను బతికించుకోవాలని ఎంత ఖర్చు పెట్టాడు! ఎప్పుడు చూసినా వచ్చేపోయే డాక్టర్లేకద. . . .

"అతను ఈ కాలం మనిషి కాదు, తల్లీ! పెళ్లాం పోయిన మూడో నెల తిరిగేసరికల్లా పెళ్లిపీటల మీద కూర్చున్న మగవాళ్లను చూశాను గాని, రాజశేఖరం లాంటి మగవాళ్లను చూడ్డం ఇదే ప్రథమం. ఇంకొకళ్లయితే ఆ పిల్లను ఏ తాతగారి దగ్గిరో వదిలేసి టింగురంగామంటూ పెళ్లాడేవారు కాదూ? అతను కష్టజీవి. పొద్దున్న నాలుగు గంటలకు లేస్తాడు. కాఫీ కలుపుకుని తాగి కాస్సేపు కూర్చుంటాడు. ఈ లోపుగా ఆ పిల్ల లేస్తుంది. ఆ పిల్ల స్నానమూ వగైరా చూసి, వంట చేసుకుని, తనింత తిని, ఆ పిల్ల కింత పెడతాడు. ఆ తరవాత ఆ పిల్లను స్కూలు దగ్గిర దింపేసి తను కాలేజీకి వెడతాడు. సాయంత్రం కాలేజీ నుండి వస్తూ తీసుకువస్తాడు. కాఫీ కలుపుకుని తాగి, ఆ పిల్లను షికారు తీసుకువెడతాడు. తిరిగి వచ్చి వంట చేసుకుని, తిని, పడుకునేసరికి తొమ్మిదిన్నరవుతుంది. ఒక్కొక్కసారి ఆ పిల్లను సముదాయించడానికి అతను పడే పాట్లు చూస్తుంటే కళ్లమ్మట నీళ్లు తిరుగుతాయి. . . ఒక్కొక్కసారి అర్ధరాత్రి లేచి అమ్మ కావాలంటుంది. 'దేవుడు దగ్గిరకు వెళ్లిం'దని చెప్పాడు కాబోలు, 'అమ్మని దేవుడు ఎప్పుడు పంపిస్తాడు, నాన్నా?' అంటుంది. ఆ పిల్లకు అతను ఎంత ముద్దు చేసినా, తల్లిలేని లోటు తీర్చగలడా? ఇంటికి దీపం ఎంత ముఖ్యమో, గృహిణికూడా అంత ముఖ్యమే, తల్లీ! గృహిణి లేని ఇల్లూ, దేవుడు లేని గుడీ ఒకటేనమ్మా. . ."

పక్క తలుపు తీసిన చప్పుడు కావడంతో ఆవిడ మాటలకు అంతరాయం కలిగింది. శ్యామలవైపు చూసి, "పక్క



తలుపు తీసినట్టుంది. వచ్చాడేమో చూడమ్మా" అన్నది.

శ్యామల లేచి బయటకు వచ్చి చూసింది. పక్కవాటా తలుపు తీసి ఉంది. గుమ్మం దగ్గిరికి వెళ్ళి నిలబడింది. పాప జోళ్ళు విప్పుతున్నాడు రాజశేఖరం. అతను అటు తిరిగి ఉండడంతో శ్యామల కనిపించలేదు. శ్యామలను చూసి పాప కళ్ళింతవి చేసుకుని, "అమ్మలా ఉన్నావి డెవరో వచ్చారు, నాన్నా!" అంది.

ఉలిక్కిపడి రాజశేఖరం వెనుదిరిగి చూశాడు. గుమ్మంలో శ్యామల నిలబడి ఉన్నది. నవ్వడానికి ప్రయత్నిస్తూ, "నువ్వా, శ్యామలా . . . ఎప్పు డొచ్చావు? వస్తున్నట్టు వ్రాస్తే స్టేషనుకు వచ్చేవాణ్ణి కద. . ." అన్నాడు.

"నిన్న పొద్దున్న వచ్చాను, బావా, మా స్టూడెంట్ పెళ్ళికి. . . నిన్నటంతా ప్రయాణపు బడలికవల్ల రాలేక పోయాను."

"పోన్లే, శ్యామలా, వచ్చావు— అంతే చాలు" అంటూ కూతురివైపు తిరిగి "ఈవి డెవరో తెలుసా, పాపా? శ్యామల పిన్ని. నమస్తే చెప్పు. . ." అన్నాడు రాజశేఖరం.

"నమస్తే, పిన్నీ!" అంటూ చిట్టి చేతులు జోడించింది పాప.

శ్యామల పాపను ఎత్తుకుని ముద్దాడింది. ఆ తరవాత తను తెచ్చినవి పాపకు ఇచ్చింది. పాప సంతోషంతో వాటిని చూస్తూంటే, శ్యామల పాపను నిశితంగా పరీక్షించి చూడసాగింది. పాపను చూసి తల్లిని కోల్పోయిన అభాగ్యురాలని ఎవరూ అనుకోరు. రెండు జడలు... జడలకు రిబ్బన్లు...మెడలో లాకెట్... చేతులకు గాజులు. మడత నలగని ఫ్రాక్. నుదుట కళ్యాణతిలకం. 'పాప కోసం బావ ఎంత కష్టపడుతున్నాడో' అను కున్నది శ్యామల.

"మీ అమ్మా, నాన్నగారూ క్షేమమే కద, శ్యామలా. . ."

"క్షేమమే, బావా!"

"నాన్నా! అమ్మమ్మొచ్చింది. . ." అన్నది పాప.

శ్యామల తలెత్తి చూసింది. గుమ్మంలో పక్కింటి పిన్నిగారు. ఓ గిన్నె, ఓ మల్లెచెండు పట్టుకుని వచ్చిం దావిడ.

"అమ్మమ్మా, నా దండేదీ. . ." అన్నది పాప.

"తెచ్చాను, తల్లీ!" అంటూ పాప దగ్గిరికి వచ్చి, పాప జడలో దండ తురిమి, గిన్నె తీసుకుని లోపలకు వెళ్ళి పోయింది.

కొద్దిసేపయిన తరవాత ఓ ట్రేలో రెండు కాఫీ కప్పులు పెట్టుకుని వచ్చింది పక్కింటి పిన్నిగారు. శ్యామలకూ, రాజశేఖరానికీ ఇచ్చింది.

"ఇప్పుడు కాఫీ ఎందుకండీ. . .?"

"ఈ ఇంట్లో పిన్ని మాటకు ఎదురు లేదు, శ్యామలా. . ."

ఆవిడ నవ్వుతూ బయటకు నడిచింది.

"ఉండు, పిన్నీ! నీతో కాస్త పని ఉంది" అంటూ రాజశేఖరం లోపలకు వెళ్ళి, ఓ పొట్లం పట్టుకుని వచ్చి ఆవిడ కిస్తూ,

"బాబాయికి ఇష్టమని జిలేబీ పట్టు కొచ్చాము, పిన్నీ. . ." అన్నాడు.

"ఎందుకయ్యా మేమంటే నీ కింత ప్రేమ?. . ." ఆవిడ గొణుక్కుంది. ఆవిడ మాటల్లో ప్రేమానురాగాలు ధ్వనించాయి.

ఆవిడ వెళ్ళిపోయింది. శ్యామల ఆవిడ వెళ్ళినవైపే చూస్తూ, "ఆవి డెవరు, బావా?" అన్నది.

"ఈ ఇంటియజమాని పరంధామయ్య గారి భార్య సీతమ్మగారు. వాళ్ళ దో విషాద భరితమైన కథ, శ్యామలా! కలిగిన ఒక్క కొడుకూ పదేళ్ళు నిండకుండానేపోయాడు. బతికుంటే నా వయ సుండేదట. ఇల్లు అద్దె కిచ్చుకోవాల్సిన అవసరం వాళ్ళకు లేదు. మేము వచ్చేవరకూ ఎవరికీ అద్దె కివ్వలేదు. ఏ క్షణాన నన్ను చూశారో గాని అద్దెకిచ్చారు. కారణం —వాళ్ళకు నాలో వాళ్ళబ్బాయి పోలికలు కనిపించడమే! విమలంటే వాళ్ళిద్దరూ ఎంత అభిమాన పడేవా రనుకున్నావు? కొత్తల్లో విమల ఆవిణ్ణి 'పిన్నిగారూ' అనేది. ఆవిడ అన్నదట— 'రాజశేఖరానికి నేను పిన్నిని; నీకు అత్తయ్య నవుతాను' అని. అప్పటినుండీ ఆవిణ్ణి 'అత్తయ్య గారూ' అనీ, ఆయన్ని 'మామయ్య గారూ' అనే పిలిచేది విమల. కొత్తల్లో ఆవిణ్ణి 'పిన్నిగారూ' అనీ, ఆయన్ని 'బాబాయిగారూ' అనేవాణ్ణి. ఇప్పుడు మాత్రం ఆవిణ్ణి 'పిన్ని' అనీ, ఆయన్ని 'బాబాయ్' అనీ అంటాను. నిజం చెప్పాలొస్తే నా సొంత బాబాయి, పిన్నికూడా వాళ్ళంత అభిమానపడరు. విమల పోయినప్పుడు వాళ్ళిద్దరూ వారం పది రోజులు నిద్రాహారాలు మానేశారంటే నమ్మగలవా, శ్యామలా? పాపకి మా నాన్న, అమ్మల దగ్గిరకంటే వీళ్ళ దగ్గిరే చను వెక్కువ. నిజానికి పాప పోషణ చూస్తున్నది ఆవిడే, శ్యామలా! దానికి వాళ్ళ దగ్గిరే కాలక్షేపం."

అతను చెప్పినదంతా మౌనంగా విన్నది శ్యామల. అక్కయ్య గుర్తుకి రాగానే ఆమె కళ్ళు చెమర్చాయి. అది గమనించిన



రాజశేఖరం తనలో తాను అనుకుంటు న్నట్టుగా చాలా మెల్లిగా అన్నాడు:

"ఆయామ్ సారీ, శ్యామలా. . . విమలను గుర్తు చేశాను. . ."

శ్యామల మారు మాట్లాడలేదు. తల ఎత్తి బయటకు చూసింది. చీకటి పడ్డది. కుర్చీలోంచి లేస్తూ, "నేను మరి వెళతాను, బావా. . ." అన్నది.

"భోజనం చేసి వెళ్ళు, శ్యామలా. . .'

"లేదు, బావా. . . నేను వచ్చింది పెళ్ళికి. పెళ్ళి రాత్రి పదకొండు గంటలకు. రాత్రి భోజనానికి రమ్మని మరీ మరీ చెప్పారు వాళ్ళు. . ."

"అయితే సరే. . ."

రాజశేఖరం కొద్ది క్షణాలు ఆలోచనలో పడిపోయాడు.

"నీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలి, శ్యామలా! ఎన్ని రోజు లుంటావు ఈ ఊళ్ళో? రేపు సాయంత్రం రాగలవా?. . ."

శ్యామల ప్రశ్నార్థకంగా అతని వైపు చూసింది. అతను శూన్యంలోకి చూస్తున్నాడు.

"ఎల్లుండి పొద్దున్న వెడదామను కుంటున్నాను. రేపు సాయంత్రం వస్తాలే, బావా. . ."

"అయితే సరే. . . నే వెళ్ళి రిక్షా తీసుకొస్తాను. . ." అంటూ రాజశేఖరం బయటకు వెళ్ళిపోయాడు.

పాప శ్యామల దగ్గిరికి వచ్చి, బాగా మెల్లిగా "పిన్నీ! దేవుడెక్కడ ఉంటాడు?" అన్నది.

"ఎందుకమ్మా?"

"నాన్న అంటాడు కదు: 'అమ్మ దేవుడి దగ్గిరికి వెళ్ళిం'దని. దేవు డెక్కడ ఉంటాడో తెలిస్తే, నే వెళ్ళి అమ్మని తీసుకొస్తాను, పిన్నీ. . ."

శ్యామల మరేమీ మాట్లాడలేక పోయింది. ఆమె మారు మాట్లాడక పోవడంతో, "ఏం పిన్నీ, మాట్లాడవు? దేవు డెక్కడ ఉంటాడో నీకూ తెలియదా?. . ." అంది.

"తెలియదమ్మా. . ."

"దేవు డెక్కడ ఉంటాడో తాతయ్యకి తెలియదు; అమ్మమ్మకి తెలియదు; నాన్నకి తెలియదు; పిన్నికి తెలియదు. మరెవరికి తెలుసు?. . ." పాప గొణుక్కుంటూ దూరంగా వెళ్ళి నిలబడింది.

శ్యామల పాప దగ్గిరికి వెళ్ళి మాటలు మార్చాలని, "నువ్వేం చదువుతున్నావు, పాపా? మీ స్కూలు సంగతులు చెప్పు... వింటాను" అన్నది.

"ఒకటి, పిన్నీ. . . మా క్లాసులో సరళుంది, సుబ్బులుంది, కమలుంది. మరేమోనే, పిన్నీ. . . సరళని వాళ్ళమ్మ రోజూ స్కూలుకి తీసుకువస్తుంది. వాళ్ళ నాన్నేమో ఎప్పుడూ రాడు. వాళ్ళ నాన్న మంచాడుకాదు. మా నాన్నేమో మంచాడు. . ."

ఇంతలో రాజశేఖరం రిక్షా తీసుకుని వచ్చాడు.

"ఏమంటూంది పాప?. . ."

"నువ్వు చాలా మంచివాడి వంటూంది, బావా. . ."

రాజశేఖరం నవ్వేశాడు. శ్యామల రిక్షా ఎక్కింది. రిక్షా కదిలింది.

రిక్షా పెళ్ళివారిల్లు చేరేంతవరకూ శ్యామల ఆలోచిస్తూనే ఉంది. బావ తనతో మాట్లాడాల్సిన ముఖ్య విషయ మేమిటి? తన తల్లి కోరిక తెలియపరుస్తాడా? కాకపోతే పాపకు తల్లిగా రమ్మని వేడుకుంటాడా? అసలు బావకికూడా తనను పెళ్ళాడాలన్న

కోరిక ఉందేమో? సమాధానాలు దొరికాయికాదు!

* * *

ఆ మరునాడు సాయంత్రం శ్యామల వెళ్లేసరికి హాలులో కూర్చుని రాజశేఖరం ఎవరితోనో మాట్లాడుతున్నాడు. లోపలకు వెళ్లడమా? లేక పక్కింటి పిన్నిగారి దగ్గిర కాసేపు కూర్చోడమా? అని ఆలోచిస్తూ కొద్ది క్షణాలు గుమ్మం దగ్గిర నిలబడి పోయింది శ్యామల. ఇంతలో రాజశేఖరం ఆమెను చూసి, "రా, శ్యామలా! పైవాళ్లెవరూ లేరు. చదువుకున్నదానివి నువ్వే సిగ్గుపడితే ఎలా?" అన్నాడు.

శ్యామలకు లోపలకు వెళ్లక తప్పింది కాదు. రాజశేఖరానికి ఎదురుగా ఉన్న కుర్చీలో ఓ యువకుడు కూర్చుని ఉన్నాడు. వయసు సుమారు ఇరవై ఎనిమిదేళ్లు. చూపరులను ఆకర్షించే విగ్రహం అతనిది.

"ఈవిడ మా మరదలు. పేరు శ్యామల. బి. ఎ., బి. ఇడి. పాసయింది. ప్రస్తుతం విజయవాడలో గరల్స్ స్కూల్లో టీచరుగా పనిచేస్తోంది."

"ఈయన ప్రకాశరావు—ఎమ్. ఎస్‌సి. మా కాలేజీలో మేథమెటిక్స్ లెక్చరర్!" అంటూ ఒకరి నొకరికి పరిచయం చేశాడు రాజశేఖరం.

శ్యామల చేతులు జోడించి నమస్కరించింది. అతను తిరిగి నమస్కరించాడు. కొద్ది క్షణాలు గడిచాయి.

"మీ రిద్దరూ మాట్లాడుతూ ఉండండి. నే నిప్పుడే వస్తాను . . ." అంటూ లేవబోయాడు రాజశేఖరం.

"నువ్వు కూర్చో, బావా! ... కాఫీ నే చేసి తీసుకువస్తాను. . ." అంటూ లేచింది శ్యామల.

శ్యామల లోపలకు వెడుతూంటే ఆమె వైపు ప్రకాశరావు ఆసక్తితో చూడడం గమనించాడు రాజశేఖరం. అతని పెదవులపై చిరునవ్వు మెదిలింది. పాపతో కబుర్లు చెప్పసాగాడు ప్రకాశరావు.

శ్యామల ట్రేలో మూడు కాఫీ కప్పులతో తిరిగి వచ్చింది. ప్రకాశరావుకూ, రాజశేఖరానికీ ఇచ్చి, తనొకటి తీసుకుని కుర్చీలో కూర్చుంది. కాఫీ తాగి కప్పు బల్లమీద పెడుతూ, "చాలా కాలానికి మంచి కాఫీ తాగానండీ ఇవాళ. . ." అన్నాడు ప్రకాశరావు.

"మా మరదలు వంట రుచి చూడలేదు నువ్వు. చూస్తే. . ." అన్నాడు రాజశేఖరం.

"అబ్బ...నువ్వూరుకో, బావా. . ." అన్నది శ్యామల చిరునవ్వు ముఖంతో.

ప్రకాశరావు లేచాడు.

"అంకుల్. . . రేపు సాయంత్రం వస్తావు కదూ?. . ."

"వస్తానమ్మా. . ."

చిరునవ్వు ముఖంతో 'వెడుతున్నా'నని శ్యామలతో చెప్పి వెళ్లిపోయాడు ప్రకాశరావు. అతనివైపే చూస్తూ నిలబడి పోయింది శ్యామల.

మరి కొద్దిసేపటికి శ్యామల లేచింది.

"నీతో మాట్లాడాలనుకున్నది మాట్లాడలేదు, శ్యామలా! రేపు పొద్దున్న పెళ్లివారింటికి వచ్చి స్టేషనుకు తీసుకు వెడతాను. అప్పుడు చెబుతాను. పెళ్లివారిల్లు అడ్రస్ చెప్పు ..." అన్నాడు రాజశేఖరం.



వెలుగు చుక్కలు ఫోటో - ఎమ్. మల్లారెడ్డి (మద్రాసు—54)

శ్యామల పెళ్లివారిల్లు అడ్రసు చెప్పింది. రిక్షా ఎక్కి పెళ్లివారింటికి వెళ్లిపోయింది శ్యామల.

ఆ రాత్రి శ్యామలకు నిద్ర పట్టింది కాదు. ప్రకాశరావు భారీవిగ్రహమే ఆమె కళ్లముందు మెదలసాగింది. అతడి స్వరం ఆమె చెవులకు ఇంపుగా ధ్వనించ సాగింది.

* * *

ఆ మరునాడు ఉదయం పాపతో పెళ్లివారింటికి వెళ్లి, శ్యామలను తీసుకుని స్టేషనుకు వెళ్లాడు. సెకండ్ క్లాస్ టిక్కెట్టు తీసుకుని ఆమెను రైలెక్కించాడు. కిటికీ పక్కనే కూర్చుంది శ్యామల. రైలు కదలబోతూంటే, "నాతోపాటే వస్తావటే, పాపా?" అన్నది శ్యామల.

"నాన్నొస్తే నేను వస్తాను. . ." అన్నది పాప.

గార్డు విజిల్ ఊదాడు.

"నీతో చాలా మాట్లాడాలనుకున్నాను, శ్యామలా. నన్ను అపార్థం చేసుకుంటావేమోనన్న శంకతో మాట్లాడలేక పోయాను. మీ నాన్నగారికి ఈ ఉత్తరం ఇయ్యి. నీతో మాట్లాడాలనుకున్నదంతా ఈ ఉత్తరంలో వ్రాశాను. తిరిగ్గా చదివి నాకు సమాధానం వ్రాసినాసరే, మీ నాన్నగారితో చెప్పినా సరే. . ." అంటూ రెండు కవర్లు శ్యామల చేతి కిచ్చాడు రాజశేఖరం.

"అలాగే, బావా. . ." అంటూ కవర్లు అందుకుంది శ్యామల.

రైలు కదిలి రాను రాను వేగాన్ని పుంజుకుంది. శ్యామల ప్లాట్‌ఫారమ్ వైపు చూస్తూ కూర్చుంది. పాపను ఎత్తుకుని నిలబడి ఉన్నాడు రాజశేఖరం. పాప చేతు లూపుతున్నది. వాళ్లిద్దరూ కనుమరుగైపోయారు.

తన చేతిలో ఉన్న కవర్లవైపు చూసింది శ్యామల. తండ్రికి వ్రాసిన కవర్ సూట్‌కేసులో పెట్టి, తనకు వ్రాసినది పట్టుకుని కూర్చుంది. 'ఏం వ్రాశాడో బావ?' అనుకుంటూ ఉత్తరాన్ని బయటకు తీసి చదవ నారంభించింది.

"శ్యామలా,

నీతో ఓ విషయం మాట్లాడాలనుకున్నానుగాని, ఆ విషయం ఎలా మాట్లాడాలో అర్థం కాలేదు. కారణం—నువ్వు నన్ను అపార్థం చేసుకుంటావేమోనని. . ."

శ్యామల భ్రుకుటి ముడివడింది. ఒక్క క్షణం ఉత్తరం చదవడం ఆపింది. ఊపిరి తీసుకుని, 'బావను అపార్థం చేసుకునేటంతటి విషయం?' అనుకున్నది.

"నువ్వు చదువుకున్నదానివి. పైగా, ఉద్యోగం చేస్తున్నదానివి. చదువుకున్న ఆడపిల్లల విషయంలో నా కొక అభిప్రాయం ఉంది. అది తప్పయితే కావచ్చు! వాళ్లకు తొందర ఎక్కువ. ఏది మంచో, ఏది చెడో వాళ్లకే తెలియదు. నీతో నేను మాట్లాడాలనుకున్న విషయం నీ పెళ్లి! నువ్వు నా కన్న చిన్నదానివైనా నీతో నీ వివాహం విషయం మాట్లాడలేకపోయాను. నీకు అన్నివిధాలా సరిపోయే సంబంధం ఈ ఊళ్లో ఉంది. అతడు మరెవరో కాదు, నిన్న సాయంత్రం నీకు పరిచయం చేసిన ప్రకాశరావే! పెళ్లిచూపులంటే నువ్వు ఇష్టపడతావో, లేదో ననిపించింది. నిన్న సాయంత్రం నిన్ను రమ్మన్నాను; అతడిని పిలిచాను. మీ రిరువురూ ఒకరినొకరు చూసుకుంటారనే అలా చేశాను... ప్రకాశరావును గురించి రూపురేఖల విషయంలో నే నేమీ చెప్పదలుచుకోలేదు. అతడు నీ కళ్లకు ఎలా కనిపించాడో తెలియదు. ఆ విషయం నిర్ణయించవలసింది నువ్వు! అతడిని గురించి నాకు తెలిసింది. . . ఆస్తిపాస్తులు చెప్పుకో దగ్గవి కావు. అయితే, అంతకన్న విలవైన మంచి మనసుంది; ఉన్నతమైన ఆదర్శాలున్నాయి. అతనికి లేనిది...అతని కెవరూ లేరు. ఏకాకి. అతడి కొక భాగస్వామి కావాలి. నట్టింట దీపం వెలిగించడానికి ఇల్లాలు కావాలి. అతడి జీవితంలో నవ్వులు పండించే భార్య కావాలి.

శ్యామలా! నాలుగేళ్ల క్రితంవరకూ జీవితంలో అతడు అన్నీ కష్టాలే చూశాడు. అతడిని సుఖపెట్టి, తను సుఖపడగల అమ్మాయి కావాలి. నీకు తగ్గ వరుడు అతడనీ, అతడికి తగ్గ వధువ్వి నువ్వనీ నాకు అనిపిస్తోంది.

'బావకెందుకు నా పెళ్లి విషయంలో ఇంత ఆసక్తి?' అనిపించవచ్చు, శ్యామలా! దీన్లో నా స్వార్థం లేకపోలేదు. ఈ పెళ్లి జరిగితే పాపను గురించి నేను బెంగపడక్కర్లేదు. నువ్వు దానికి స్వయానా పిన్నివి; దాన్ని తల్లిలా చూసుకోగలవు. ఇక అతడికి పాపంటే తగని ముద్దు. పాపని తన దగ్గిర అట్టే పెట్టుకోమంటే సంతోషంతో అంగీకరిస్తాడు.

మా అమ్మ మీ నాన్నగారి కేదో ఉత్తరం వ్రాసిందట. మా అమ్మ తరఫున

క్షమించమని నేను వేడుకుంటున్నాను. మా అమ్మ ఆలోచించినదల్లా తన కొడుకు సుఖం, మనమరాలి బాగోగులు. నీ విషయం ఆలోచించి ఉండదు! నేను మళ్ళీ పెళ్లి చేసుకున్న పక్షంలో ఆ అమ్మాయిని సుఖపెట్టగలననీ, మనస్ఫూర్తిగా ప్రేమించగలననీ నాకు తోచడం లేదు. మన సొక యంత్రం కాదు, శ్యామలా, ఒకరి కిచ్చినది వాళ్ళు పోగానే మరొకరికి ఇవ్వడానికి!

తలచింది ఒకట్టైతే, దీన్లో ఉన్నది మరొకటి!

* • *

రాజశేఖరం ఉత్తరం చదివిన రామచంద్రయ్యగారికి అంతులేని సంతోషం కలిగింది. నాలుగేళ్ళుగా ప్రయత్నిస్తున్నా ఏ సంబంధమూ కుదిరింది కాదు. అలాంటిది ఏ ప్రయత్నమూ లేకుండానే చక్కటి సంబంధం కుదరబోతున్నది. కూతురి మనసు తెలుసుకో తల్లివైపు ఒక్క క్షణం చూసి, "బావా వాళ్ళ పక్కింటి పిన్నిగారు ఏమన్నారో తెలుసా, అమ్మా?" అన్నది శ్యామల.

సరస్వతమ్మగారు కూతురివైపు ప్రశ్నార్థకంగా చూసింది.

"ఏ ఇంటికైనా వట్టింట దీపం వెలిగించడానికి గృహిణి కావాలమ్మా. . . ఇంటికి దీపం ఎంత ముఖ్యమో, గృహిణి కూడా అంతే ముఖ్యమమ్మా. . ."

పోయిం దనిపించింది. కళ్ళింతవి చేసుకుని కూతురివైపు చూస్తూ నిలబడి పోయింది.

"బావ మనసు అర్థం చేసుకున్నాక, పాపనూ, ఇల్లాలు లేని ఇంటినీ చూశాకనే నాక నిర్ణయానికి వచ్చానమ్మా."

"ఏమని, తల్లీ?. . ."

"ఆ ఇంట దీపం నేను వెలిగిస్తానమ్మా. . ."

"శ్యామలా! బాగా ఆలోచించుకొనే



ఈ సంబంధం విషయం మీ నాన్నగారికికూడా వ్రాశాను. నీకు ఇష్టమైన పక్షంలో తెలియజెయ్యి. పెళ్లికొడుకు తరఫున పెద్దను నేనే. అందుకే నా కింత ఆత్రత.

దీవెనలతో,
సదా నీ మేలుకోరే బావ...
—రాజశేఖరం."

ఉత్తరం చదివిన శ్యామల దిగ్భ్రాంతి చెందింది. ఉత్తరం చదవకముందు మని భార్యకు చెప్పారు. అనువైన సమయం చూసి కూతురితో, "మీ బావ ఏదో సంబంధం వ్రాశాడట. అబ్బాయిని నువ్వు చూశావట. అబ్బాయి నీకు నచ్చిందీ, లేనిదీ మీ నాన్నగారు అడగమన్నారు, తల్లీ. . ." అన్నది సరస్వతమ్మగారు.

"నిశ్చయించుకున్నా నమ్మా . . ." అన్నది శ్యామల.

"ఏమనమ్మా. . ."

". . . . . ."

"సంధ్యాసమయం అయ్యేసరికి బావ ఇంట్లో దీపం వెలిగించడానికి ఇల్లాలు కావాలి. 'అమ్మని దేవు డెప్పుడు పంపిస్తాడు, నాన్నా?' అంటూ జాలిగా అడిగే పాపకు తల్లి కావాలి. యాంత్రికంగా రోజులు గడుపుతున్న బావకి నవ్యోత్సాహ మిచ్చే భాగస్వామి కావాలి."

సరస్వతమ్మగారికి తన కళ్లముందు తన కూతురు ఎంతో పెద్దదయి అంటున్నావా, తల్లీ. . ."

"నా నిర్ణయానికి తిరుగు లేదమ్మా."

కొద్ది క్షణాల తరవాత శ్యామల మెల్లిగా అన్నది:

"అయితే, ప్రస్తుతం బావ మనసు అక్కయ్యవైపే కేంద్రీకృతమయి ఉంది. దీనికి నేను ఈర్ష్యపడను. బావను ప్రేమిస్తూ, పాపను కన్నతల్లిలా చూసుకుంటానమ్మా. బావ హృదయంలో నాకు స్థానం త్వరలోనే దొరుకుతుందన్న నమ్మకం నా కుందమ్మా. . ." ★